

ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలకు తావివ్వద్దు : యూటీఎఫ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం జిల్లాల్లో ఉపాధ్యాయ బదిలీలలో ఎలాంటి అక్రమాలకు తావివ్వొద్దని యూటీఎఫ్ మహబూబ్‌నగర్ పట్టణ కార్యదర్శి హేమంత్ కుమార్ కోరారు. గురువారం మహబూబ్ నగర్ అర్బన్ మండల విద్యా శాకాధికారి కే.జయశ్రీ కలిసి వినతి పత్రం అందించారు. యూటీఎఫ్ డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో నిర్వహించే ఉపాధ్యాయ బదిలీలలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని కోరారు. మేనేజ్మెంట్‌ల ఉపాధ్యాయుల వివరాలను తప్పులు లేకుండా చూడాలని , సీనియారిటీ లిస్టుని ముందుగానే విడుదల చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అర్బన్ మండల కమిటీ అధ్యక్షులు శంకర్ ,ప్రధాన కార్యదర్శి, హేమంత్ కుమార్, కథల య్య , కోశాధికారి శ్రీ శ్రీనివాస్ ఆర్య మండల కార్యదర్శి లు చంద్రయ్య , దశరథం తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 20 జనవరి 2023

ఏప్రిల్ 5 చలో ఢిల్లీ : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సిఐటియు అఖిలభారత మహాసభలు బెంగళూరులో జనవరి 18 నుండి 22 వరకు జరుగుతున్న సందర్భంగా ఈ పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగు ధర్నాకు.మహబూబ్ నగర్ జిల్లా నుండి అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా కార్యదర్శి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం తీసుకున్నారని వారు తెలిపారు.

పూత లేదు...కాత లేదు

- ఎర్రమిర్చికి నల్లతామర తెగులు
- పంట చేలకు చుట్టుముట్టిన తెగుళ్లు
- కుల్లారిపోతున్న పంటలు
- తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి : నడిగడ్డ రైతుల





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ గద్వాల జిల్లాల పరిధిలో సాగు చేసిన మిర్చి రైతు కళ్లలో మంట తెప్పిస్తున్నాయి.వనికించే చలి,పడిపోయిన ఉష్ణోగ్రతల వల్ల మిర్చి పంటలకు ముప్పు ఏర్పడింది. మారిన ఉష్ణోగ్రతల వల్ల మామిడి తోటలు అతలాకుతలం కాగా ఇప్పుడు మిర్చి పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.పంటలను కాపాడు కోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా నల్ల, తెల్లతామర, పేనుబంక, ఎర్రనల్లి సోకినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.ఇప్పటికే ఎరువులు, క్రిమిసంహారిక మందులు, పొలం పనుల కోసం ఎకరాకు రూ. 75 వేల ఖర్చు అయ్యింది. తెగుళ్లవల్ల చేసిన రెక్కల కష్టం బూడిద పాలవుతుందన్నారు. రైతులు ఆందోళన చేస్తున్నారు. తెలకపల్లి , బిజనపల్లి, గోపాల్‌పేట, జడ్చర్ల తదితర మండలాల పరిధిలో ఈ తెగుళ్ల ప్రభావం అధికంగా ఉంది. ఉమ్మడి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా అధిక చలి వల్ల పంటలు ఎర్ర,నల్ల తామరతో పాటు వైరస్, దోమల బెడద అధికమయ్యింది.అంతుచిక్కని వైరస్‌తో ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ధర పాతాళానికి పతనం అయ్యింది.నెలరోజులకు ముందు క్వింటాళ్ల మిర్చి 22వేలు ఉంటే తాజాగా 14 వేలకు పడిపోయింది. మరింత పతనం అయ్యే అవకాశాలు ఉన్నాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మిర్చి ధర పతనం గాకుండా నియంత్రన చేపట్టాలని,రైతు సంఘాల నాయకులు కోరారు.

మిర్చి వల్ల తీవ్రంగా నష్టపోయాం.

వేల రూపాయలు పెట్టి మిర్చి పంటలను సాగు చేశాం. ఎకరాకు 60 వేల ఖర్చు అయ్యింది. తీర దిగుబడి మాత్రం 80 శాతానికి పడిపోయింది. నల్ల,తెల్ల తామర మమ్ములను నిలువునా ముంచింది. ప్రభుత్వం నష్టాన్ని పరిలించి సరైన వ్యవసాయ సుచనలు ఇవ్వాలి. ముఖ్యంగా ధర పతనం గాకుండా నియంత్రణ చేపట్టాలి. లేనిచో అప్పుల పాలవుతాం.

వి. గోవర్థన్‌రెడ్డి, రైతు నడిగడ్డ

మిర్చి సాగుతో మంచి దిగుబడి వస్తుందునకున్న రైతులకు కష్టాలే మిగిలాయి. నల్లతామర తెగులతో పై ముడత వచ్చి పంటలు మొత్తం దెబ్బతింటున్నాయి.అంతుచిక్కని తెగులు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 50 వేల ఎకరాలలో సాగు చేసిన మిర్చి తోటలను వైరస్‌తో తోటలు పూర్తిగా ధ్వంసమైయ్యాయి. ముడుత తెగులతో పంటలు కుళ్లారిపోతున్నాయి. తెగులు నివారణ కోసం వ్యవసాయ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్లనే మిర్చికి తెగులు సోకాయని ఉచిత సలహాలు ఇస్తున్నారు. దీంతో మిర్చి రైతులు తీవ్ర నష్టాల్లో కురుకపోతున్నారు.

మిర్చి రైతులు యాజమాన్య పద్దతులను పాటించాలి

ప్రస్తుత సీజన్‌లో తెల్లదోమ నల్లతామర సోకుతుంది. దీని నుంచి రైతులు పంటలను కాపాడుకోవాలి. ఇప్పటికే కొన్ని గ్రామాలను పరిశీలించి తెగులు పట్ల ఒక అంచనాకు వచ్చాము.తాడూరు మండలం గుంతకోడూరు మిర్చి పంటలను పరిశీలించాం. అధికారులు సూచించిన మందులు పిచికారి చేయాలని సూచించాం.

మహేశ్వరి,
వ్యవసాయ అధికారి, నాగర్‌కర్నూల్

క్రీడాకారులకు ఘన సన్మానం

గండీడ్ : మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ కుమార్తె నందిని వాలీబాల్ అండర్ 16 విభాగంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి మహ్మదాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని పగిడ్యాల్ గ్రామానికి చెందిన మహమ్మదాబాద్ బచ్చయ్య గురువారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా విషయాన్ని తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి బిఎంఆర్ ఫౌండేషన్ నుంచి తక్షణ సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని బిఎంఆర్ సభ్యుల ద్వారా మృతుడు కుటుంబానికి అందించారు. వెన్నచెడ్ గ్రామానికి చెందిన గురు బాలకృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బుయ్యని మనోహర్ రెడ్డి బిఎమ్ఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఎంఆర్ సభ్యులు గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కరం కోసమే మండల సర్వసభ్య సమావేశం'

రాజాపూర్ : సమస్యల పరిష్కరం కోసమే మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ పై సమీక్ష, గ్రామీణ మంచినీటి సరఫరా పై సమీక్ష, వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక విద్యా శాఖ పై సమీక్ష, పౌరసరఫరాల శాఖ పై సమీక్ష, పశుసంవర్ధక శాఖ, మండల మహిళా సమాఖ్య శాఖపై సమీక్ష, గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమీక్ష ఉద్యానవన శాఖపై సమీక్ష, సమగ్ర శిశు అభివృద్ధి పథకం. సర్పంచులు గ్రామపంచాయతీ సంబంధిత విష యాలలో అధికారులకు సంప్రదించగా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ అధ్యక్షతన విన్నవించారు. అందుకుగాను సర్పంచులు ఏ విషయం అడిగినా త్వరలో నెరవేర్చేలా బాధ్యతలు తీసుకో వాలని అధికారులపై వీరుచుకుపడ్డారు. గ్రామ పంచాయతీలో ఎటువంటి ఫ్రెండ్ లేక కనీసం ట్రాక్టర్ల డీజిల్ కు పైసలు ఎల్లాక సతమతమవుతున్న సర్పంచులు ఏ పని చేపిస్తున్న కూడా బిల్లులన్నీ పెండింగ్ లోనే ఉంటున్నాయి చాలామంది అప్పులు చేసే గ్రామ పంచాయతీకి పెట్టారని తెలిపారు.

సైనికుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే హాజరు

గండీడ్ : మండల పరిధిలోన మన్సూర్ పల్లి తండాకు చెందిన ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ కానిస్టేబుల్ బద్రు నాయక్ మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్ ,రాజ్ కుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణగౌడ్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

' జర్నలిజంలో నూతన ఒరవడి '

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : గత 15 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ ఎన్నో సామాజిక సమస్యలపై తన గళం కళం చేత విప్లవాత్మక మైన వార్తలు రాస్తూ గుర్తింపు తెచ్చుకున్న జర్నలిస్ట్ వాకిట అశోక్ కుమార్. జర్నలిజంలో భాగంగా మొదట ఆంధ్రప్రభ రిపోర్టర్ గా తన ప్రస్తానం మొదలుపెట్టి అంచలంచలుగా, సూర్య ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా , నమస్తే జనశక్తి జిల్లా బ్యూరో ఇంచార్జిగా, ఆంధ్రప్రభ , మనం ,ప్రజా జ్యోతి బ్యూరో ఇంచార్జిగా , లుగా ఎదిగారని తెలిపారు. అనంతరం సుదీర్ఘ జర్నలిజం చరిత్రలో తనకంటూ ఒక సొంత పత్రికను నెలకొల్పాలని తలంచి మంచి సహృదయం మన ఉదయం పత్రికను స్థాపించారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలోని రెడ్ క్రాస్ ఆడిటోరియంలో సీనియర్ జర్నలిస్టుల చేత మన ఉదయం కేలండర్ ను ఆవిష్కరించి నూతన ఒరవడికి నాంది పలికారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులను గౌరవించి వారినీ శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బండి విజయ్ కుమార్ తెలుగు సత్తా ఎడిటర్, ఎండి రఫీ వార్త స్టాప్ రిపోర్టర్, బసవరాజ్ ఏబీఎన్ బ్యూరో ఇన్చార్జ్, నరేందర్ చారి హెచ్‌ఎంటీవీ ఇంచార్జి , జెమిని శేఖర్ జీఎస్ మీడియా చైర్మన్ , విజయరాజు వార్త తరంగాలు ఎడిటర్, ఐలమోని శేఖర్ ప్రజాపక్షం బ్యూరో ఇంచార్జి, పరిపూర్ణం నవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్, ఎంవి రమణ వార్త పవర్ తెలుగు దినపత్రిక ఎడిటర్ మిత్ర న్యూస్ ఛానల్ చైర్మన్, శేఖర్ గౌడ్ వార్త వేదిక ఎడిటర్, ఎస్ఎస్ జరిగి కాస్మోస్ బులిటెన్ ఎడిటర్, కందికొండ మోహన్ మనం పత్రిక స్టాఫ్ రిపోర్టర్, మోయిజు కాస్మోస్ బుల్ టెన్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి, వేణుగోపాల్ గౌడ్ మనం పత్రిక, బాలు మనం పత్రిక, కృష్ణ సూర్య పత్రిక ఫోటోగ్రాఫర్. తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

హన్వాడ : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ నందలాల్ పవర్ ఆకస్మితంగా పరిశీలన చేశారు క్లాస్ రూమ్ లో పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించారు తరగతి గదిలో విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఇదేవిధంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని హెచ్‌ఎం లక్ష్మణ్ నాయకు ను కోరారు అనంతరం మండల పరిధిలోని దొర్రి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మల్లేష్ పుల్లయ్య టీచర్లను అదనపు కలెక్టర్ అభినందించారు. అదే పాఠశాల నుండి నాలుగు సంవత్సరాలుగా గురుకుల పాఠశాలలకు 60 మందిని ఎంపిక చేశామని కలెక్టర్‌కు తెలిపారు కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, సర్పంచ్ రేవతి సత్యం, డిఆర్‌డిఏ పీడీ యాదయ్య తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ రాజు నాయక్, ఉపసర్పంచ్ గంగాపురి కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులందజేత

రాజాపూర్ : రాజాపూర్ గ్రామనికి చెందిన దయ్యాల బాలమణి కూతురు కు కల్యాణలక్ష్మి 100116/- రూపాయల చెక్కు , అలాగే ఖానాపూర్ గ్రామానికి చెందిన బొడ బీమమ్మా కూతురు కి కల్యాణ లక్ష్మి 100116/- రూపాయల చెక్కు, గౌరవ మన ప్రియతమా నేత లక్ష్మరెడ్డి గారి చేతుల మీదుగా, గ్రామ పెద్దల సమక్షంలో అందించారు.

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెయిర్‌కు గండీడ్ విద్యార్థుల ఎంపిక

గండీడ్ : మండల కేంద్రంలోని బాలురఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యప్రదేశ్ లోని భోపాల్ జనవరి21-24మధ్యలోజరిగే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్2022కు ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి సిఫారసుతో సెలెక్ట్ అయి వెళ్తున్న విద్యార్థులను అభినందించిన మండల జడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రకళ, ఎంపిటిసి బాలయ్య, రామచంద్రారెడ్డి, హెచ్‌ఎం రామ్ రెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

' కంటి వెలుగును సమిష్టి కృషితో విజయవంతం చేయాలి'



మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి జిల్లాలో అధికారులు అందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాత పాలమూరు కమ్యూనిటీ హాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డితో కలిసి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలకే ప్రజలందరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు కంటి వెలుగు కేంద్రాలకు రావడం సంతోషమని అన్నారు. "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అన్నారని, అలాంటి కంటికి సంబంధించి కంటిచూపుతో ఇబ్బందులు పడేవారి కి వైద్య పరీక్షలు నిర్వహించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గడచిన 15 రోజులుగా జిల్లా యంత్రాంగం జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా, పెద్ద ఎత్తున అవగాహన కల్పించినట్లు తెలిపారు." కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ , డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ ,వార్డు కౌన్సిలర్ తిరుపతమ్మ ,కంటి వెలుగు ప్రాజెక్టు అధికారి ప్రోగ్రాం అధికారులు వినోద్ రెడ్డి, మోతిలాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నటరాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి కంటి వెలుగు పథకం రెండవ విడత ప్రారంభం, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమం 100 రోజులపాటు ఉంటుందన్నారు.కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, డాక్టర్ శివకాంత్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ,జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, కౌన్సిలర్లు, బాబా, చైతన్య చౌహన్, జ్యోతి కృష్ణారెడ్డి, లత, ఆలూరి శశికిరణ్, దేశవాళి సతీష్, నందకిషోర్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, మరియు టిఆర్ఎస్ నాయకులు, పట్లోళ్ల నాగిరెడ్డి, ఇర్ఫాన్ బాయ్, మథిన్, సిఎల్ఆర్ సేవా సమితి అధ్యక్షుడు పర్వత రెడ్డి, మల్లేశ్ మరియు మెప్మా సిఎల్ఆర్‌పి, సునీత, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

బాలానగర్ :బాలానగర్ మండల పరిధిలోని ముదపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని బాలా నగర్ జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి డిసిఎం ఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ గ్రామ సర్పంచ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బాలానగర్ :మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి గురువారం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో ప్రారంభించారు. ఆమె వెంట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కమల,జీసీసీ చైర్మన్ వాల్యే నాయక్,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కృష్ణారావు, ఎస్సై జయప్రకాష్ పాల్గొన్నారు.

రాజాపూర్ : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన లక్ష్మారెడ్డి ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కంటి వెలుగు ప్రారంభ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల సర్పంచుల సంఘం అధ్యక్షులు బుచ్చిరెడ్డి మాజీ ఎంపీపీ మైపాల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఎమ్మార్వో రామ్ భాయ్ ఎంపిటిసి చెంచోడు అభిమన్యు రెడ్డి, అధికారులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



గండీడ్ :ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన జానంపల్లి, అంచన్ పల్లి, మహమ్మదాబాద్, చిన్నాయి పల్లి గ్రామాల్లో గురువారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో ఉమ్మడి మండల జడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎమ్మార్వో జ్యోతి, మహమ్మదాబాద్ఎమ్మార్వో అంజనేయులు, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, ఎంపీఓ శంకర్ నాయక్, స్థానిక సర్పంచులు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్,రామచంద్రారెడ్డి, గిరిధర్ రెడ్డి, యువ నాయకుడు కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

మిడ్జిల్ : రాష్ట్రంలో అందత్య నివారణ కోసం కెసిఆర్ రాష్ట్రంలో కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చారని జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనంలో ఎంపీపీ కాంతమ్మ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓ అనురాధ, డాక్టర్ కృష్ణ కుమార్ మనుప్రియ, మండల ఆర్ఐ రామాంజనేయులు స్థానిక నాయ కులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా మండల పరిధిలోని మల్కాపూర్ గేటు దగ్గర బొలెరో బైక్ ఢీకొన్న సంఘటన గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రం లోని గాంధీనగర్‌కు చెందిన రావుల రమేష్ బొలెరో వాహనానికి బలంగా ఢీకొనడంతో సంఘటన స్థలంలో మృతి చెందాడు మృతదేహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మరోసారి దళితులపై దాడి చేస్తే దండయాత్ర తప్పదు '

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మరోసారి దళితులపై దాడి చేస్తే దండయాత్ర తప్పదని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి హెచ్చరించారు.ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మార్కండేయ ప్రాజెక్టు సందర్శన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన వాల్యా నాయక్ మిద్దె రాములు పై బీఆర్ఎస్ నేతలు దాడి చేసి హత్యాయత్నానికి ఒడిగట్టడం దారుణమని దానిని నిరసిస్తూ 22న మధ్యాహ్నం మూడు గంటలకు బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవ సభకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్యం టాక్రే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు హాజరవుతున్నారని ఆయన వివరించారు. సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో పలువురికి బాధ్యతలను అప్పగించడం జరిగిందని బిజినేపల్లి మండలానికి ప్రదీప్ గౌడ్ తెలకపల్లి మండలానికి రవళి తాడూరు మండలానికి సరిత నాగర్ కర్నూల్ మండలానికి నరసింహారెడ్డి తిమ్మాజీపేట మండలానికి విజయ రెడ్డి లను కేటాయించడం జరిగిందని తెలిపారు. దళిత గిరిజనులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు ఈనెల 22 వరకు విధులలో ఉన్న పోలీసులను అక్రమ కేసులకు ప్రోత్సహించిన వారిని విధుల నుండి సస్పెండ్ చేయడంతో పాటు నిందితులపై సెక్షన్ 307 ప్రకారం కేసు నమోదు చేయకపోతే ఆత్మగౌరవ సభ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలాల ఇంచార్జిలు, అర్థం రవి బాలా గౌడ్, రోహిణి ,గోవర్ధన్ రెడ్డి ,రాములు పాల్గొన్నారు.

'దళిత గిరిజనులను మోసం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఒకటే'

నవతెలంగాణ -జడ్చర్ల

రాష్ట్రంలో దళితులను గిరిజనులను మోసం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఒకటేనని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ విమర్శించారు. గురువారం జడ్చర్ల ఐబి బంగ్లాలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి వచ్చాక దళితులకు మూడు ఎకరాల భూమి ముఖ్యమంత్రి పదవి అంటూ మోసం చేశారని గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లన్ని వాళ్లను మోసం చేశారని అన్నారు. ఈనెల 22వ తేదీ నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్ల వెంకటయ్య, మీనాజ్ బుక్క వెంకటేశం, కరాటే శ్రీను, హుమైన్ బంగ్ల రవి, రవీంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -పెద్దమందడి

తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామంలో రైతు సంఘం నూతన క్యాలెండర్‌ను గురువారం వనపర్తి జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి, ఎస్సై హరిప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుబంధు జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మధు, స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ, ప్రజాప్రతితులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ అన్నారు.గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల ఉన్నత పాఠశాలను (ఎస్ఎఫ్ఐ) స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంఘం ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించాలన్నారు. భోజన సమయంలో పందులు లోపలికి రాకుండా గేటు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను, నాగరాజ్, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు కృషి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్ : సంపూర్ణ అంధత్వ నివారణకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని బాల భవన్, గోపాల్ పేట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "కంటి వెలుగు" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మి న్ బాషాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా "కంటి వెలుగు" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, ప్రతి ఒక్కరూ ఇందుకు కృషి చేయాలని సూచించారు. కంటివెలుగు కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ, ప్రజా ప్రతినిధుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 18 సం.లు నిండిన వారు 4 లక్షల 52 వేల మంది ఉన్నారని, 255 గ్రామ పంచాయతీలలో, 80 మునిసిపాలిటీ వార్డులలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు 28 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ గ్రామీణ ప్రాంతాలలో 300, పట్టణ ప్రాంతాలలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, రెవెన్యూ, వైద్య శాఖల సమన్వయంతో వందశాతం ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఒక టీమ్‌లో 15 మంది సభ్యులు ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వారంలో 5 రోజులు పని దినాలు ఉంటాయని, శని, ఆది వారాల్లో, ప్రత్యేక పండగలకు కంటి పరీక్షలు నిర్వహించబోమని తెలిపారు. ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 24 వేల 537 రీడింగ్ అద్దాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రిస్క్రైబ్ డ్ అద్దాలను వారం రోజులలో ఆశ, అంగన్వాడీ కార్యకర్తలచే వారి ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ రెండో విడత కంటివెలుగు కార్యక్రమం ద్వారా చూపు మందగించిన వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అద్దాలను అందించటం జరుగుతుందని సూచించారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం గోపాల్ పేట పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి శిబిరాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్. ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ సత్యం, డి.ఎం.హెచ్. ఓ. రవి శంకర్, ప్రోగ్రామింగ్ అధికారి (ఎ. ఓ) సాయినాథ్, జిల్లా అధికారులు, మెడికల్ ఆఫీసర్ లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఎ.ఎన్.ఎం.లు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

వీపనగండ్ల : మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఎదుట సీఐటీయూ క్యాలెండర్‌ను మండల రైతు బంధు అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆశన్నలు ఆవిష్కరించారు కార్యక్రమంలో మిషన్ భగీరథ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల రాముడు, నాయకులు రామన్ గౌడ్, హమాలి సంఘం నాయకులు కృష్ణ రాజు పర్వతాలు పాల్గొన్నారు

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

పెబ్బేరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. గురువారం పుర పాలకకేంద్రంలో చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి మండలంలోని అయ్యవారి పల్లిలో ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి జెడ్పీటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్ , సర్పంచు అక్కలస్వాతి ప్రభాకర్ గౌడ్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అంధత్వ రహిత తెలంగాణ దిశగా పయనించేందుకు కంటివెలుగు పేరుతో పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డ్ అంబేద్కర్‌నగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు అవసరమైన వారికీ అద్దాలు,మందులు అందజేశారు. కార్య క్రమంలో నరసింహులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ జాన్‌కృపాకర్, కౌన్సిలర్ పార్వతి మహేందర్‌గౌడ్, సువర్ణ వెంకట్రాములు, పద్మ వేణు యాదవ్ ,మేకల సుమతిఎల్లయ్య యాదవ్, చిన్న ఎల్లారెడ్డి,గోపిబాబు మెప్మా అధికారిణి రాధ,1 వ వార్డు అధ్యక్షుడు వసంత్ రావు, పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి,సంతోష్, రాము, కటికెల బాలస్వామి, భారతి గౌడ్, జూని యర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, వైద్యారోగ్య, పోలీస్, మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్దమందడి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెగారెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండలంలోని వీరాయపల్లి, వెల్టూర్ గ్రామాలలో రెండో విడుత కంటివెలుగును ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వెల్టూర్ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, వీరయపల్లి సర్పంచ్ భాగ్యమ్మ, జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, రైతు బంధు జిల్లా సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ సంధ్య, వైద్యాధికారి ఇస్మాయిల్, మంజుల, స్థానిక ఎస్సై హరిప్రసాద్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు బెడ్ షీట్ల అందజేత

కొత్తకోట : మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ పుట్టినరోజు సందర్భంగా రోష్ని ట్రస్ట్ అధ్యక్షుడు, న్యాయవాది అలీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 15 మంది నిరుపేదలకు మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినివిశ్వేశ్వర్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు.న్యాయవాది అలిమ్‌ను అభినందించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకుని.. కుటుంబ ఆర్థిక పరిస్థితులతో సతమతమవుతున్న ఎండీ బాబా కు మాజీ జెడ్పీటీసీ సభ్యులు పొగాకు విశ్వేశ్వర్, మాజీ వార్డు సభ్యులు సుభాష్ ,15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండీ సాధిక్ , ఆర్పి లావణ్యలు ఒక్కొక్కరూ రూ. రెండువేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బీసం జయమ్మ, మాజీ జెడ్పీటీసీ పొగాకు డాక్టర్ పీజే బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, కొండా రెడ్డి, రాములు యాదవ్, ఎరుకలి తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తాహెసీన్ వహీద్ అలీ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బిస్మిల్లా ఖాన్, ఐటీఐ కార్యదర్శి ఎండీ మజీద్, బీఆర్ఎస్ మైనారిటీ మండల అధ్యక్షుడు రాణిపేట లాలు, పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షుడు మజీద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి తాహెర్ బాబా, బీఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్, ఉద్యమ నేత చాంద్‌పాషా, పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్, టీఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి జహీర్ పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో డబ్బాల తొలగింపు

అమరచింత : మున్సిపాలిటీ కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా గురువారం తొలగింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన డబ్బాలకు ఎలాంటి అనుమతులు లేవని , అందుకే పురపాలక సంఘం సిబ్బందితో తొలగించినట్లు ఆయన తెలిపారు. డబ్బాల ఏర్పాటుతో ఉండడంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిందని, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

కంప్యూటర్, ప్రింటింగ్ మిషన్ అందజేత

అమరచింత : డీఎంఆర్ ఆస్పత్రికి కంప్యూటర్, ప్రింటింగ్ మిషన్‌ను మాజీ అడ్వకేట్, జనరల్ హైకోర్టు న్యాయవాది దేశాయి ప్రకాష్‌రెడ్డి అంద జేశారు. గురువారం అమరచింత పురపాలక కేంద్రంలోని డీఎంఆర్ ఆస్పత్రికి సిబ్బందికి అందజేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు శ్యామ్ తెలిపారు. దేశాయిప్రకాష్ రెడ్డి తన సొంత నిధులతో ఒక కంప్యూటర్ ఒక ప్రింటింగ్ మిషన్‌ను డీఎంఆర్ ఆసుపత్రి డాక్టర్ వసంతు, ల్యాబ్ టెక్నీషియన్ రాజులకు అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మోటర్లతో రైతులకు సాగునీరు

కొత్తకోట : శంకరసముద్రం పనులు పూర్తి కానందున ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు మోటర్ల ద్వారా సాగునీరు అందిస్తున్నామని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక అన్నారు. గురువారం కొత్తకోట మండలం కానాయిపల్లి శంకరసముద్రం 19వ ప్యాకేజీ లిఫ్ట్ మోటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ సముద్రం 19వ ప్యాకేజీ లిఫ్టు మోటార్లకు రైతుల విన్నపం మేరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహాయ సహకారాలతో తొమ్మిది లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో నూతన మోటార్లను ఏర్పాటు చేయించి కుడి కాలువ ఆయకట్టు కింద ఉన్న గ్రామాలకు వ్యవసాయ పంటలకు సాగునీరందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల ఇరిగేషన్ శాఖ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, విద్యార్థి నాయకులు కటికే శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూత మన్నెంకొండ, కనిమెట్ట గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, నిర్విన్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, రామనంతపురం నాయకులు రంజిత్ రెడ్డి, బుచ్చారెడ్డి , మండల నాయకులు రమేష్, నవీన్ , మధ్యల వెంకటయ్య, కావలి అంజి, మధ్యల బందెన్న, శేఖర్ రెడ్డి, నరుకుల రమేష్, సింగం మాసులు, మంద బాలస్వామి, మంద చింటూ, డోలు కురుమన్న, కురటి రామకృష్ణ, కర్నే అంజి, మంద మల్లేష్, మంద రవి, మంద జహంగీర్, మహేష్, రాజపేట మన్యం, మంద బుచ్చన్న, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

'వందశాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి '

వనపర్తి : మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలని మునిసిపల్ అధికారులకు అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధి కారులను ఆదేశించారు. గురువారం ఐడీ ఓసీ. జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆస్తిపన్ను, రోడ్ల విస్తరణ, పారిశుధ్యం, హరితహారం నర్సరీల పెంపకం తదితర అంశాలపై మునిసిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.మునిసిపల్ అధికారులకు తగు సలహాలు, సూ చనలు అందించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మున్సిపల్ డీఈ, ఏఈ,లు, పారిశుధ్య తనిఖీ అధికారులు, అకౌంటెంట్, రెవెన్యూ అధికారి, మెప్మా డీసీఎం,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు కెప్టెన్‌గా పదోన్నతి

వనపర్తి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎన్సిసి అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌కు కెప్టెన్‌గా పదోన్నతి లభించింది. ఎనిమిదవ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ జి బి ఎం కే రావు ఎస్ శ్రీనివాసును గురువారం అలంకరించారు. అనంతరం కల్నల్ జి బి ఎం కె రావు వనపర్తి లోని వివిధ ఎన్సిసి కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. ఎన్సిసి క్యాడెట్ లతో ప్రేరణ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, రమా ఓబులేసు, యాదగిరి గౌడ్, దాం సింగ్, ఉమా, రాఘవేంద్ర, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే ఆల

నవతెలంగాణ -కొత్తకోట

మదనాపురం మండలం కొన్నురులో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ముందుగా రూ.4 లక్షలతో మత్స్యకారుల భవనం నిర్మాణానికి, రూ. 12.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.1.5 కోట్లతో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. రూ.2 కోట్ల18 లక్షల 30 వేలతో గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.12 లక్షలతో యాదవులు కమ్యూనిటీ భవనం, రూ.5 లక్షలతో వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. మదనాపురం మండలానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య ఎంపీపీ ప్రభావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి, రవీందర్ రెడ్డి, బాలకృష్ణ, హన్మన్ రావు, జయమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు దేశానికే ఆదర్శం

దళితబంధు పథకం దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.గురువారంమదనాపురం మండలం శంకరంపేటలో నంసింహ, వెంకటేష్, నాగన్నలకు దళితబంధు పథకం కింద మంజూరైన డేయిరీ యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

మదనపురం మండలంలోని శంకరమ్మపేటలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ. 9 లక్షలతో సీసీరోడ్డు, మరో రూ. 20 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఎంపీపీ ప్రభావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి, మదనాపురం సర్పంచ్ రాంనారాయణ, బాలకృష్ణ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, హన్మన్ రావు, రవీందర్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే చిట్టెం

నవతెలంగాణ - అమరచింత

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ ఆసిరెడ్డి, ఎంపీపీ చుక్క మాలతి, జెడ్పీటీసీ మార్కు సరోజ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కేసీఆర్ రాజు, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు చుక్క ఆసిరెడ్డి, సర్వారెడ్డి వెంకట్‌రెడ్డి ,శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వేశ్వర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కొత్తకోట

మాజీ జెడ్పీటీసీ, మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుఖేసిని భర్త పొగాకు విశ్వేశ్వర్ జన్మదిన వేడుకలను కొత్తకోటలో గురువారం ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి విశ్వేశ్వర్‌కు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బెడ బుడగ జంగం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, రైతుసంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఖాజామైనోద్దీన్, తిరుపతయ్య, రామ్మోహన్ రెడ్డి, సంధ్య, పద్మ అయ్యన్న, కొండారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, వసీం, అద్వానీ, వహిద్, నాయకులు అమ్మపల్లి బాలకృష్ణ, శ్రీనుజీ, సుభాష్, శంకర్ యాదవ్, బేడ బుడగ జంగం కొత్తకోట మండల అధ్యక్షుడు సీ. రాజు, టౌన్ అధ్యక్షుడు బీ ఎల్లప్ప, ఉపాధ్యక్షుడు డీ గణేష్, కే శివ, సీ. వెంకటయ్య, కే భీమన్న, పీ. శంకర్ పాల్గొన్నారు.

22న దళిత గిరిజన ఆత్మగౌర సభ

నవ తెలంగాణ - చిన్నంబావి

22న దళిత గిరిజన ఆత్మగౌర సభను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఇందిరా గాంధీ ఆడిటోరియం లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామానికి చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అగన్న గారి. శ్రీలత రెడ్డిని ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తించి వారికి పదవులను కట్టబెడుతుందన్నారు.బిజినపల్లి మండల కేంద్రంలో ఈనెల 22 కు దళిత గిరిజన ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని తెలిపారు. తదనంతరం అగ్గన్నగారి శ్రీలత రెడ్డి కి వనపర్తి మహిళా జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, సిరాజ్ ,బాబు రెడ్డి సతీష్ ,యూత్ కాంగ్రెస్ నాయకుడు మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దృష్టి లోపాల నివారణకు కంటివెలుగు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ - ఆత్మకూరు

మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో గల ఖానాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత 'కంటివెలుగు' శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి మందులు , కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్ చెన్నయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,మండల అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,జెడ్పీటీసీ శివరంజని, వైద్య సిబ్బంది సౌభాగ్యలక్ష్మి, సురేందర్ పాల్గొన్నారు.

అంధత్వాన్ని నిర్మూలిద్దాం : ఎమ్మెల్యే ఆల

కొత్తకోట: అందత్వాన్ని నిర్మూలిద్దాం అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీలో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రారం భించారు.'కంటివెలుగు' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై అంధత్వ నిర్మూలనకు కృషి చేయాలన్నారు.కంటివెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికిప్రభుత్వమే వారిని తీసుకెళ్లి కంటి ఆపరేషన్ చేయించి ఇంటిదగ్గర వదులుతారని తెలిపారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్,ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, తహసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్, రవీం దర్‌రెడ్డి, తిరుపతి, కొండారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, వసీం, నాయకులు గాడిల ప్రశాంత్, శ్రీనుజీ, సుభాష్‌లు పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం

వీపనగండ్ల : వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తాం

చివరి ఆయకట్టుకు సైతం సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బీరం వర్షావర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపలిదిన్నె రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటర్ రైతులతో సమన్వయం చేసి మోటర్లు బంద్ చేయించి చివరి ఆయకట్టుకు విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధురి కిరణ్‌గౌడ్ ఎంపీపీ కమలేశ్వరరావు, మండల రైతు బంధు అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ యాదవ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయి బాబా , ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, ఈశ్వరమ్మ ,సర్పంచు విజయకుమార్ రామేశ్వరరావు ఎంపీడీవో కథలప్ప ,తహసీల్దార్ పాండు నాయక్, మండల స్పెషల్ అధికారి సుధాకర్‌రెడ్డి , మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ , కంటి వైద్యులు, సిబ్బంది, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,బీ ఆర్ ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, యాదవ స్వామి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



ఆత్మకూరు: మండలంలోని ఖానపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కొందరు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నాగేందర్‌గౌడ్ , శివకుమార్, రాజేష్‌గౌడ్, నవీన్ ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నయ్య పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, టీఆర్ఎస్ నాయకులు వెంకట నరసింహారావు, మహమ్మద్ పాషా, గడ్డమీద శ్రీనివాసులు, రియాజ్ అలీ, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వీపనగండ్ల : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గురువారం అందజేశారు. మండలంలోని పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన ఏ. అలివేలమ్మ భర్త ఎల్లయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉన్న విషయాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా లక్ష యాభై వేల చెక్కును కొల్లాపూర్‌లో క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, వీపనగండ్లఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి , సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, తూముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి,ఎద్దుల సురేందర్ రెడ్డి, సర్దార్ వేణుమాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి లింగారెడ్డి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -అమరచింత

జూరాల ముంపునకు గురైన బాధితుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి చుక్కలింగారెడ్డి అని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండలంలోని ఈర్ల దిన్నెలో స్వర్గీయ చుక్కలింగారెడ్డి కుటుంబ సభ్యులు, చుట్టు పక్కలగ్రామాలప్రజలు, పీజేపీ క్యాంప్ ఉద్యోగస్తులు కలిసి ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. వంశవృక్షం పేరుతో రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చుక్క మాలతి, జెడ్పీటీసీ మార్క్ సరోజ వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ ఆశిరెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు సర్వారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ

పేదల సమస్యలు, హక్కుల కోసం ముంపునకు గురైన నిర్వాసితుల కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప మేధావి స్వర్గీయ చుక్కలింగారెడ్డి అని పీసీసీ కమిటీ సభ్యులు కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండలంలోని ఈర్లదిన్నెలో చుక్కలింగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం రక్తదానం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్, నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య, ఉపాధ్యక్షులు శరణప్ప, ప్రధాన కార్యదర్శి వివేక్ వర్ధన్ ,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


వేమన ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలి

వనపర్తి : సమాజంలో రుగ్మతలను చీల్చి చెండాడిన సంఘసంస్కర్త, కవి మహాయోగి వేమన జయంతి వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపాలని సీపీఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె. రమేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ డివిజన్ కార్యదర్శి గోకం వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయం లో విలేకరుల తో మాట్లాడారు. ఆయన పద్యాలలో సమాజ హితం ఉందన్నారు. అలతి పదాల పద్యాలలో అనంత అర్థం ఉందన్నారు. గత డిసెంబర్ 30 న ఆంధ్రప్రదేశ్లో అధికారికంగా జరిపేందుకు ఉత్తర్వులు ఇచ్చారన్నారు.

కావలి సువర్ణకు ఘన నివాళి



వనపర్తి : తెలంగాణ అమరవీరురాలు కావలి సువర్ణ 13వ వర్ధంతిని వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ వాల్మీకి సం ఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు వనపర్తి జిల్లా వాల్మీకి యువ నాయకులు ఎల్లపు నరేష్ నాయుడు మాట్లాడారు. మీరాసుపల్లి బోయ కావలి సువర్ణ, అచ్చంపేట శివ నాగులు, బోయ మల్లేష్, బోయ చెన్నయ్య వీరులకు జోహార్ జోహార్ అంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉందే కోటి అంజి, శంకర్ , అరవింద్ నాయుడు, మండ్ల విజయ్ నాయుడు, నరేష్ నాయుడు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపోకు ఆదాయం రూ. 20 లక్షల 60 వేలు



కల్వకుర్తి: కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు బుధవారం ఒక్కరో జే రికార్డ్‌స్థాయిలో ఆదాయం వచ్చింది. సంక్రాంతి పండగ ముగిసిపోవడంతో ప్రజలు వారి వారి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. కల్వకుర్తి డిపో పరిధిలోని ఆర్టీసీ బ స్సులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ తదితర ప్రాంతాల్లో నడిపించగా బుధవారం ఒక్కరోజే రూ.20 లక్షల 60 వేల రూపాయల ఆదాయం లభించినట్లు డిపోమేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది సమిష్టి కృషితో ఆదాయం వచ్చిందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు.

బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలి: సీఐ



ఊరుకొండ : శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, అర్చకులు సమన్వయంతో పనిచేసి జాతర ఉత్సవాలు జయప్రదం చేయాలని సీఐఆవుల సైదులు సూచించారు. గురువారం మండలంలోని ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు పురస్క రించుకొని ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది అర్చకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని.. ఆలయ ప్రాంగణంలో పనిచేసే అన్ని శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది అర్చకులు, పారిశుద్ధ్య కార్మికులు, ఆలయ సిబ్బంది ప్రతి ఒక్కరు స్వామివారికి సేవ చేస్తున్నట్లు.. సమాజ సేవ చేస్తున్నట్లు భావించాలని సూచించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్, ముఖ్య నాయకులు మట్ట కృష్ణ గౌడ్, గిరి నాయక్, జంగయ్య, ముత్యాలు, దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ కుమార్, మహేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయుబ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన అయుబ్ అనే యువకుడు గురువారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్యం బాధిత కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎడ్మకృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, టీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ



నవతెలంగాణ -తాడూర్

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం ఏర్పాటుచేసిన కంటి వెలుగు పరీక్ష శిబిరం అదనపు కలెక్టర్ మనోచౌదరి ఆకస్మికంగా తనిఖీచేశారు. అంతకముందు ఎంపీపీ శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలని, ప్రతిఒక్కరికీ ఉచితంగా పరీక్షచేసి కంటిఅద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్‌సంతోష్ అభిరామ్, ఎంపీడీవో గంగామోహన్, జెడ్పీటీసీ రోహిణి, సర్పంచ్‌యాదమ్మ, వైస్‌ఎంపీపీ శివలీల, వైద్యసిబ్బంది రాజేశ్వరీ, శ్రీనివాసులు, పారిజాత ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత పదవులు అధిరోహించాలి

- **భవన కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు పోలే రమేష్**

నవతెలంగాణ - ఊరుకొండ

జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని భవన కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు పోలే రమేష్ అన్నారు. గురువారం మండలంలో కంటివెలుగు పర్యవేక్షణకు వచ్చిన జెడ్పీచైర్పర్సన్ శాంతకుమారి రవీందర్‌ను రమేష్ దంపతులు మర్యాదపూర్వకంగా శాల్వాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన



ఊరుకొండ : మండలంలోని రామిరెడ్డిపల్లిలో ఎంపీపీ నిధులచే ప్రారంభించిన అండర్ డ్రైనేజీ పనులను గురువారం ఎంపీపీ బక్క రాధ జంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లెలు పట్టుకొమ్మ లాంటివి అని.. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రత ఉంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయని.. ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కలిమిచర్ల గోపాల్‌గుప్తా, సర్పంచ్ శివరాణి హరీష్, ఎంపీడీవోప్రభాకర్,ఎంపీవోవెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఇటీవల నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను వివిధ సంఘాల నాయకులు కలిసి శాలువాతో గురువారం సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టపాక మధు, వీహెచ్‌పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారం నాగరాజు, వీహెచ్ పీ, వెన్నచర్ల గ్రామ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు .

ఉపాధ్యాయులకు సీనియార్టీ లిస్టు ప్రకటించాలి

నవ తెలంగాణ -కందనూలు

త్వరలో జరగబోయే బదిలీలు పదోన్నతుల భాగంగా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ, పండిట్స్, పీఈటీల సీనియార్టీ లిస్టులను వెంటనే ప్రకటించాలని టీఆర్టీయూ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇచ్చిన జీవో నంబర్ 317 అమల్లో భాగంగా సీనియార్టీ లిస్టులలో తప్పులు దొర్లిన కారణంగా చాలా మంది ఉపాధ్యాయులు తమ తమ జిల్లాలను కోల్పోయి వేరే జిల్లాలకు వెళ్లడం జరిగిందన్నారు. అనంతరం ఎంతో ఇబ్బందులకు లోనై కోర్టు ద్వారా అపీల్ ద్వారా తమ స్థానానికి రావడానికి ఎంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, ఉపాధ్యాయులు ఆర్థికంగా మానసికంగా ఎంతో ఇబ్బందులకు లోనైయ్యారని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే పదోన్నతులు బదిలీలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగిందేకు ముందే ఉపాధ్యాయుల సీనియర్ లిస్టు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూర్యశ్రీనివాస్‌గౌడ్, బల్మూరి రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు దొడ్లసత్యనా రాయణరెడ్డి, మండల అధ్యక్షుడు బాబురావు, సుదర్శన్ పాల్గొన్నారు.

వాలంటీర్లకు అభినందన

నవతెలంగాణ- కందనూలు

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో సింగొటంలో ఈ నెల 17 నుంచి నేటి వరకు లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో జూనియ ర్/ యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జెడ్పీపాఠశాలలోని విద్యార్థులు, కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరి రమేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగోటం బ్రహ్మోత్సవాల్లో జూనియర్/ యూత్‌రెడ్‌క్రాస్ వా లీంటర్ల సేవలుచాలా విలువైనవనీ, బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాయూత్ కన్వీనర్ డి.కుమార్, కమిటీ సభ్యులు, కొల్లాపూర్ తాలూకా కమిటీ సభ్యులు శ్రీకాంత్, పాఠశాల కన్వీనర్ మహేష్ పాల్గొన్నారు



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

- **ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

నవ తెలంగాణ -కల్వకుర్తి టౌన్

సీఎం కేసీఆర్ గొప్ప ఆశయంతో ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, మున్సిపల్‌చైర్మన్ సత్యం, వైస్‌చైర్మన్ షాహిద్, జెడ్పీ టీసీ విజితారెడ్డి, స్థానిక కౌన్సిలర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తెలకపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండోవిడత వైద్యపరీక్ష కేంద్రాలను గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య భవనంలో మండల పరిధిలోని పెద్దూరు, బొప్పల్లి , దాసుపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుతోపాటు వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీటీసీలు రెడ్డపాకుల రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ యాదయ్య, గ్రామాల సర్పంచులు శైలజభాస్కర్‌రెడ్డి, పర శురాములు, పార్వతమ్మ, డైరెక్టర్ రాజమహేందర్‌రెడ్డి, రైతుబంధు మండలా ధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీడీవో చెన్నమ్మ, మండల వైద్యాధికారిడాక్టర్ సంధ్య, పం చాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచి కృష్ణయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.

కందనూలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా వైద్యశిబిరానికి వచ్చేవారికి మంచి సౌకర్యాలు కల్పించాలని జెడ్పీచైర్‌పర్సన్ శాంతికుమారి సూచించారు. గురువారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం భవనంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కల్పనభాస్కర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి పరీక్షలకు వచ్చేవారికి మౌళిక సదుపాయాలు కల్పించడంపై సంతృప్తిని వ్యక్తంచేశారు. జిల్లా వ్యాప్తంగా మెరుగైన సౌకర్యాలు ఉండేవిధంగా చూసుకో వాలని అధికారులను సూచించారు. అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్ కంటివెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. శిబిరానికి వచ్చే ప్రజలకు కల్పించిన ఏర్పాట్లు, వైద్యబృందం పనితీరును పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన వైద్య శిబిరాలు మొదటిరోజూ 4523మందికి కంటిపరీక్షలు నిర్వహించారని గణాంకాలు తెలియజేశారు. వీరిలో 1225 మందికి దగ్గరి చూపు అద్దాలు అవసరమని గుర్తించడం జరిగిందని అప్పటికప్పుడే 1195 మందికి కంటి అద్దాలు ఇచ్చి పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పనాభాస్కర్, వైస్‌చైర్మన్ బాబూరావు, నోడల్ అధికారిణి డాఎస్ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ జయంత్, మెప్మా మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోవిడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలో జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి, చైర్మన్ విజయలక్ష్మి, చంద్రశేఖరఆచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, వైద్యసిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట: మండల పరిధిలోని సిద్ధాపూర్ పంచాయతీలో గురువారం రెండోవి డతకంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ శ్రీమతి రామావత్ శాంతాబాయి, జెడ్పీ టీసీ మంత్రియానాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి రమావత్ కవిత, ఎంపీటీసీ పొలంరాజు, కో -ఆప్షన్ నెంబర్ బురాన్, ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, ఎంపీవోవెంకటేశ్వర్లు, సిద్ధాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్, వార్డుసభ్యులు, ఆశాకార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : కంటి వెలుగు పేదింటి వెలుగు అని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో తిమ్మాజీపేట, అవంచ, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మర్రి, డీసీసీబీ డైరెక్టర్



కల్వకుర్తి టౌన్‌లో..

జక్కరఘునందన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 18 ఏండ్లు పై బడిన ప్రతిఒక్కరూ స్క్రీనింగ్ టెస్ట్‌కు రావాలని, సంబంధిత దృష్టిలోపానికి తగిన చికిత్స ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సుధాకర్లాల్, ఉపవైద్యాధికారి వెంకటదాస్ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీడీవో కరుణశ్రీ, వైద్యాధికారి స్వప్న, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలావతి, బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగును ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటి చైర్మన్ గంగనమోని కురుమయ్య కోరారు. మండలంలోని పాలెంలో పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కంటి పరీక్షల శిబిరాన్ని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గోవిందులావణ్య నాగరాజులతో కలిసిప్రారంభించి మా ట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్‌రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సోము లమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు తిరుపతయ్య, డాక్టర్లు ఏఎన్‌ఎంలు, ఉపసర్పంచ్ చిక్కొండ్రరాములు, పంచాయతీ కార్యదర్శి చిన్నబీరయ్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని, అదేవిధంగా వెన్నచర్ల, ఆదిరాల, పెద్దకారపాముల గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ ఆదేర్లవెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణయ్య, బీసీసీబీచైర్మన్ శ్రీనివాస్ యాదవ్, పెద్దకారుపాముల సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వెన్నచర్ల సర్పంచ్‌రాధా బాలస్వామి, ఆదిరాల సర్పంచ్‌కురుమయ్య, డాక్టర్లు రాజశేఖర్ ఎంపీటీసీలు శశికళశివశంకర్, రవికుమార్, రామచంద్రయ్య ప్రతాపరెడ్డి, ఆంజనేయులు, ఉపసర్పంచ్‌మశన్న, కార్యదర్శినాగశేషు, రాగుల శ్రీనివాస్ రెడ్డి, గడ్డిగోపుల ఎల్లయ్య ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాన-వంగూరు

కంటి చూపుతో బాధపడుతున్న ప్రతిఒక్కరికీ కంటివెలుగు ద్వారా ప్రతిఒక్కరికీ న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గువ్వల బాల రాజు అన్నారు. గురువారం మండలంలోని పంచాయతీ ఆవరణలో ఏర్పా టుచేసిన కంటివెలుగు ముఖ్యఅతిథిగా వచ్చి వారు ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ పీ బీమ్మమ్మ, సర్పంచ్ అక్కిలావణ్య, ఎంపీడీవో పవన్‌కు మార్ ఎంపీ వో లక్ష్మణ్, వివిధశాఖల అధికారులుఎల్లాగౌడ్‌లాలుయాదవ్ బక్కయ్య సలేశ్వరం పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం అందరికీ ఉపయోగకరమైనదని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయసమితి మండల అధ్యక్షుడు జగదీశ్వరరావు, విండోచైర్మన్ చిన్నారెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

పట్టణంలోని సాయినగర్ కాలనీలోని గురువారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రైతు సమన్వయ సమితీ జిల్లా అ ధ్యక్షుడు పోకల మనోహర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్‌చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, డాక్టర్ తారాసింగ్, గణేష్, వైద్య సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, సాయినగర్ కౌన్సిలర్ సుంకరి నిర్మలా బాల్‌రాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



విజినేపల్లిలో..



అచ్చంపేటలో..



తిమ్మాజీపేటలో..



కందనూలులో..



తెలకపల్లిలో..



వంగూరులో..



పెద్దకొత్తపల్లిలో..



అచ్చంపేటరూరల్‌లో..

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- **కలెక్టర్ పి. ఉదయ్ కుమార్**

నవతెలంగాణ -కందనూలు

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. గురువారం ఉదయం సమీకృత కలెక్టరేట్‌ను సందర్శించిన కలెక్టర్ పనులు త్వరగాపూర్తి చేసేందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ముఖ్యంగా నిర్మాణపనులకు తుది మెరుగులుదిద్దే కార్యక్రమం నడుస్తున్నప్పటికీని ప్రాంగణంలో గార్డెనింగ్, మొక్కలు నాటడం సుందరికరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాణ్యమైన మొక్కలు మాత్రమే నాటాలని వారం పదిరోజుల్లో మొక్కలునాటే కార్యక్రమం పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నూతన క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ



జరుగుతున్న పనులను పరిశీలించారు. ఫిబ్రవరి 15 కల్లా పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజనీరుభాస్కర్, కాంట్రాక్టర్లు తదిరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు

తిమ్మాజీపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీకిచెందిన 30మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ బీఎస్పీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పిటిసి దయాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ బాలరాజ్, గ్రామ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి నాయకులు రామస్వామి, ప్రకాష్ ,పరుశురాం, శ్రీధర్ రెడ్డి, రాము, రవీందర్ పాల్గొన్నారు.



పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజీపేట

కార్యకర్తలే పార్టీకి ప్రాణమని ఆ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని పోతిరె డ్డిపల్లికి చెందిన ఎడ్ల చంద్రమౌళి ఇటీవలే ప్రమాదవ శాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారు. అతను టీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొందడంతో అతనికీ పార్టీ ప్రమాదబీమా పథకం కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును, అలాగే ఏపీజీవీ బ్యాంక్ నుండి మంజూరైన రూ.20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును గురువారం వారి కుటుంబ సభ్యులకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జక్కరఘునందన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీల మనుగడ పార్టీ కా ర్యకర్తల మీద ఆధారపడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా భీమా సదుపాయం కల్పించార న్నారు. పార్టీ కోసం పని చేసే వారికీ టీఆర్ఎస్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సర్పంచ్ బాలరాజ్ పాల్గొన్నారు.



అంబులెన్స్ డ్రైవర్లకు అండగా ఉంటా

- **నవీన హాస్పిటల్ ఎండీ రాజ వర్ధన్ రెడ్డి**

నవతెలంగాణ- కల్వకుర్తి

అంబులెన్స్ డ్రైవర్లకు ఎప్పుడు ఏఆపదవచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని హైదరాబాద్ నవీన కార్పొరేట్ ఆస్పత్రి ఎండీ రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాల నీలో అంబులెన్స్ డ్రైవర్ అయుబ్ అకస్మాత్తుగా మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎజాస్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పడకంటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్**



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగులో అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంగా పనిచే యాలని.. కంటివెలుగులో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వైద్యులు, ఇబ్బంది తగిన చర్యలు తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జెడ్పి చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. గురువారం మండలంలోని రైతు వేదిక భవనంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటివెలుగులో అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యతగా విధులు నిర్వహించి.. జిల్లాలో మండలానికి మంచి గుర్తింపు తేవాలని సూచించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ నెంబర్ ఖలీల్ పాషా, ఇన్చార్జి డాక్టర్ శ్యాం ప్రసాద్‌రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, సర్పంచ్ పాల్గొన్నారు.

పశువైద్యశిబిరాన్ని సందర్శించిన జిల్లా పశు వైద్య అధికారి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఇప్పలపల్లిలో ఆవులు, గేదెలలో గర్భసంబంధ వైద్య శిబిరం మండల పశువైద్యాధికారి శ్రావణి ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జీవీ రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది గ్రామంలో ఉన్న 50 పశువులకు వైద్యం చికిత్సలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పశువుల కాపరులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనెమ్మ, పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు,తిర్పతయ్య, గోపలమిత్ర హరీష్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయండి

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

ఈనెల 24న జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ మరియు పురపాలక మంత్రి వర్యులు కే తారకరామారావు పర్యటనను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు వేపూరి రాములు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలిరాములు ముదిరాజ్‌హాజరై మాట్లాడుతూ.. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



గణతంత్ర దినోత్సవంను పేట జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖ అధికారులకు బాధ్యతలను అప్పగించారు. వైద్యశాఖ కోవిడ్ - 19 ను దృష్టిలో ఉంచుకొని శానిటైజర్, మాస్కులను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక సిబ్బంది తమ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, ట్రాన్స్కో అధికారులు విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాయాంక్ మిట్టల్, పద్మజా రాణి, ఆర్డిఓ రామచంద్రనాయక్ ,జిల్లా అధికారులు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

• ఎమ్మెల్యే అబ్రహం

నవ తెలంగాణ-అలంపూర్

అంధత్వం లేని తెలంగాణ లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గురువారం పట్ట ణంలోని జెడ్పీహెచ్ఎస్(హెచ్‌డబ్ల్యు)లో రెండో విడతకంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోవిడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని, కంటివెలుగు కార్యక్రమం ప్రజాప్రతినిధుల భాగస్వాములు కావాలని, ప్రజల సంక్షేమంకోసం ఆరోగ్య తెలంగాణకోసం కృషి చేయాలని సూ చించారు. వైద్యాధి కారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కంటి వెలుగును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, వైస్ చైర్మన్‌శేఖర్‌రెడ్డి, ఎంఈవోఅశోక్, కమిషనర్ నిత్యానంద, నోడల్ అధికారి డాక్టర్ దివ్య, పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీసుదర్శన్‌గౌడ్, నాయకులు వెంకట్రామ య్యశెట్టి, కౌన్సిలర్లు షాకిన బేగం, విజయలక్ష్మి, లక్ష్మీదేవమ్మ, పుష్పాలత, ఇంతియాజ్ పాల్గొన్నారు.



అలంపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

కంటి వెలుగును విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బండ్ల

ధరూరు : మండలంలోని బూరెడ్డిపల్లిలో గురువారం రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారం భిం చారు. గ్రామాల్లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండో విడత కంటి వెలుగు జనవరి 18న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఖమ్మంలో ప్రారంభించినట్లు తెలిపారు. కంటి పరీక్షలతో పాటు ఉచి తంగా మందులు, కంటిఅద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ కంటివెలు గులో పరీక్షలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్లజ్యోతి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రాష్ట్ర విని యోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, డీఎంహెచ్ వో శశికళ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని పులిమామిడిలో కంటివెలుగు కార్యక్రమానికి జెడ్పీ టీసీ, అశోక్‌గౌడ్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి ప్రారంభించారు. అదేవి ధంగా మండలంలోని గురువారం సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి కంటివెలుగు కా ర్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీఎల్లగౌడ్, సర్పంచ్ సూరయ్య గౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో కాళ్లప్ప, ఎంపీవో వేణుగోపాల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, పం చాయతీ సెక్రటరీ, వార్డ్‌మెంబెర్స్, పోలీస్ సిబ్బంది వివిధపార్టీల నాయకులు లక్ష్మారెడ్డి, వైద్యసిబ్బంది, గ్రామస్తులు డీపీవో మురళి, ఉప సర్పంచ్ హిబాదుల్, రహిమాన్, వైద్యఅధికారి డాక్టర్ ఎం భవాని, విస్తరణ అధికారి విజయ్‌కుమార్, పర్యవేక్షకులు నర్సింహులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని కంటివెలుగు కార్యక్రమం రెండోవిడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్‌వల్లూరు క్రాంతి సందర్శించారు. అంద రికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్షలతోపాటు ఉచిత మం దులు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. రెండో విడత కంటి వెలు గు కార్యక్రమం జనవరి 18న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఖమ్మంలో ప్రారం భమైనట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కంటివెలుగులో పరీక్షలు చేసుకొని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని సర్పంచ్ ధనలక్ష్మికృష్ణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం రైతు వేదికవద్ద రెండోవిడత కంటివెలుగు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ డీపీవో శ్యాంసుందర్, జెడ్పీటీసీ బాసుశ్యామల, ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వదిని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫో రం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీ పీలు విజయ్, రాజారెడ్డి, వైస్‌ఎంపీపీలు సుమతి, వీరన్న, సర్పంచులు, ధనలక్ష్మి, యాకోబ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంక టేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్ వో శశికళ, కో-ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, ఎంపీడీవోచెన్నయ్య, ఎంపీవో మహేష్ పాల్గొన్నారు.

ఉండవల్లి: మండలంలోని గోకులపాడులోని గురువారం పంచాయతీ కార్యాల యం వద్ద రెండో విడతకంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ డీఆర్‌డీఏపీడీ నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, కంటివెలుగు కార్యక్రమం ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పే దల సంక్షేమంకోసం కంటివెలుగు రెండో విడత ప్రవేశపెట్టిందని తెలిపారు. చిన్నఅందాలపాడులో కంటివెలుగు రెండోవిడత కార్యక్రమాన్ని ఎంపీపీ బీసమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోరమణారావు, సర్పంచ్ లక్ష్మీదేవి, వైద్యసిబ్బంది, యూఆండ్‌డీ అంజిరెడ్డి, వైస్‌ఎంపీపీ దేవన్న, స్థానిక సర్పంచ్ నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోవిడ త కంటి వెలుగు కార్యక్రమం గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ శ్రీకాళరాజావర్ధన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్‌డాక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్‌ఆఫీసర్ వీణావాణి, అరవింద్, సూ పర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, సర్పం చ్ గోవర్ధన్, వైస్‌ఎంపీపీ రవికుమార్, ఎండీ మతిన్, ఎంపీటీసీ సీమగోపాల్, సుజాతశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్: మండలంలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన రెండోవిడుత కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జె.పద్మమ్మతో కలిసి జెడ్పీటీసీపద్మావెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, డీఆర్ శివలీలా, విజయ్‌కుమా ర్, దౌలన్న, ఎంపీడీవో, ఎంపీవో, వైద్య అధికారులు పాల్గొన్నారు.

నర్వ: తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం సీఎంకేసీఆర్ కంటివెలుగును ప్రారంభించినట్లు జెడ్పీచైర్‌పర్సన్ వనజఆంజనేయులుగౌడ్ అన్నా రు. గురువారం మండలంలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సర్ప ంచ్ సంధ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో సుధా కర్‌రెడ్డి, ఎంపీడీవోరమేష్ కుమార్, వైద్యాధికారిణి కృష్ణప్రియ, కంటిడాక్టర్ వెంక టేష్, సూపర్వైజర్‌స్వరూప్‌సింగ్, సిబ్బందిఫారుక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కా ర్యక్రమానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా గ్రామ సర్పంచ్, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం రూ. 10 లక్షల వ్యయంతో వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణమ్మ, ఎంపీపీ ఉమామహేశ్వరి, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మతిన్, ఎంపీటీసీ సుమలత, ఆర్డీవో హనుమన్‌నాయక్, తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో రామయ్య, ఎంపీవో భరత్‌కుమార్, ఎస్సైరమేష్‌రెడ్డి, మండల వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్, వినోద్ కుమార్, మెడికల్ సూపర్‌వైజర్ రమేష్, ఏఎన్ఎంలుసౌమ్య, బీఆర్ఎస్‌నాయకులు శేషు, రమణయాదవ్, మాజీ డైరెక్టర్ హనుమంతు, మల్లేశ్వరం సర్పంచ్‌నాగరాజు, జటప్రోల్ సర్పంచ్ ఎస్కే కాజా, గోప్లాపూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.











మనఊరు -మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

నవ తెలంగాణ- ఊట్కూర్

మనఊరు -మనబడి పనులు త్వరలో పూర్తి చేయాలని ఎంఈవో వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యూపీఎస్ పాఠశాలకు గురువారం ఆయన సందర్శించారు. కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. పనిలో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అలాగే తరగ తిగదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి తొలిమెట్టు లక్ష్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు పూర్తి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అలాగే మండలంలోని బాపూర్, లక్ష్మీపల్లి గ్రామాల్లోని పాఠశాలలను పరిశీలించి అక్కడి విద్యార్థుల ప్రగతిపై ఉపా ధ్యా యులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, రవి, భీమయ్య ఉపాధ్యాయులు వెంకటప్ప, సలాం, ఆంజనేయులు, శ్రీనివాస్, సలాం, సుజాత, సునీత పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

నవతెలంగాణ - మక్తల్

ఎస్పీఆదేశాలమేరకు మండలంలోని మంతన్‌గోడ్‌లో గురువారం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం సైబర్‌నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడంతో నాలెడ్జ్ పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, హెడ్మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోయ రమేష్‌కు నివాళి

గట్టు : మండల కేంద్రానికి చెందిన గ్రామానికి చెందిన బోయ రమేష్ కొంతకాలంగా అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బాసుశ్యామల హన్మంతునాయుడు ఆయన పార్థీవాదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రికార్డులను తనిఖీ చేసిన సీఈఓ

నవతెలంగణ- పెంట్లవెల్లి

మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఆకస్మికంగా రికార్డులను జెడ్పీసీఈవో ఉష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పలు రకాల రికార్డుల తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఎంపీవో భరత్ కుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు గుర్తింపు కార్డుల అందజేత

గట్టు: మండలంలోని కేజీవీబీపీ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులను కార్డులను అందజేశారు. అనంతరం ఐఎఫ్టీయూ జిల్లా కో-శాదికారి జమ్మిచెడుకార్తీక్ మాట్లాడుతూ.. కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు కనీస వేతనాలు చట్టం పీఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యువిటీ సౌకర్యాలను అమలుచేసి ఉద్యోగ ఆరోగ్యభద్రత కల్పించాలన్నారు. జీవో నెంబర్ 60తక్షణమే అమలు చేయాలని శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా, ప్రగతిశీల కేజీబీ వీపీ నాట్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ సంధ్య వీరమ్మ లక్ష్మి, తిరుపతమ్మ చంద్రకళ, జయమ్మ,శశికల, సిద్దమ్మ, కవిత, సునీత, సరోజ మ్మ, మారెమ్మ, అనంతమ్మ జయలక్ష్మి, పద్మమ్మ పాల్గొన్నారు.

భవిష్యత్ కార్యాచరణపై సమావేశం

ధరూరు: గద్వాల జిల్లాలోని భవిష్యత్ కార్యచరణపై మల్దకల్ మండలంలోని అమరవాయి, మద్దెలబండ గ్రామకమిటీ నాయకులతో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లాకార్యాలయంలో చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మీసాల కిష్టన్న, లక్ష్మన్న, మద్దెలబండ నర్సింహ, సవారన్న, గోకరన్న, వీరన్న పాల్గొన్నారు.

పంట పొలాలను సంరక్షించుకోవాలి

నవ తెలంగాణ- కృష్ణ

సోలార్ పలకాలతో అడవి పందులు, జింకల బెడదల నుండి పంట పొలాలను సంరక్షించుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం మండలంలోని ముడుమల్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసినప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం, రాజేంద్రనగర్, హైద్రాబాద్ వ్యవసా య శాఖ సంయుక్తంగా వివిధ పంటలలో కృష్ణ జింకలు మరియు అడవి పందులను యాజమాన్యం కోసం సోలార్ పలకలతో పనిచేసే జీవ అర్ధనాదయంత్రం, కోతులను భయపెట్టె వివిధ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవీందర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ వీ సునీత, డాక్టర్ అరుణ, రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్, ఏఈవో మానస తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజన ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ పనులను టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి రాష్ట్ర నాయకులు విజయ ప్రతాప్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లేష్ డిప్యూటీ సర్పంచ్ రాములు పాషా గోపాల్ రెడ్డి నగేష్ సువాసన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యేటట్లు చూడాలని అన్నారు.

నేడు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో పాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది కార్యక్రమం ఆలయ చైర్మన్ జున్ను శేఖర్ రెడ్డి కమిటీ సభ్యులు గాడి సురేందర్ బోనాసి కురుమయ్య సొప్పరి బాలస్వామి గోవిందు వెంకటమ్మ గంధం నికిత రెడ్డి నారాయణ రెడ్డి కొంకలి మధు నానయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు ఉప సర్పంచ్ చిక్కొంద్ర రాములు వార్డు మెంబర్లు పూర్వ విద్యార్థులు 1977 బ్యాచ్ విద్యార్థులు గోపాలస్వామి యువజన సంఘాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన

నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్ పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటులో భాగంగా ఆసుపత్రికి కావాలసిన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఆస్పత్రికి పరిశీలించినట్లు తెలిపారు. త్వరగా పనులను పూర్తి చేసి డయాలసిస్ కేంద్ర సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడిసి డిఇఇ రాజేష్, ఏఇ బాలకృష్ణ, వైద్యులు పరశురామ్, కమీషనర్ నిత్యానంద్, మున్సిపల్ ఇంజనీర్ మేఘనాథ్, బిఆర్ఎస్ నాయకులు మద్దిలేటి, రాజేష్, మున్సిపల్ సిబ్బంది శేఖర్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

24న ఉచిత కంటి చికిత్స శిబిరం

కందనూలు : జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ఈనెల 24న మంగళవారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బిరం శివారెడ్డి ఒక ప్రకనటలో తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అందులో ఆపరేషన్ అవసరమైన వారికి, ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి ఏనుగొందకు పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్టు పెర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9440454284,8106333324 నెంబర్ లలో సంప్రదించాలని ఆయన కోరారు.

'పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి'

ధరూరు : పెండింగ్ ప్రాజుక్టులు త్వరగా పూర్తి చేయాలని గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి అన్నారు. జిల్లాలోని గురువారం గద్వాలలో డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి నెట్టెంపాడు ,గట్టు, తుమ్మిల్ల,లిఫ్ట్ ఇరిగేషన్ లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లు అయిన ఇంక పూర్తి చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు 22 టీఎంసీలు 2 లక్ష లపైగా నీరు పారాలి.. కానీ లక్ష ఎకరాలకు కూడా నీళ్ల పారాడం లేదన్నారు. . వెంటనే వచ్చే మూడు నెలలు బడ్జెట్ పెట్టి పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ రామకృష్ణ, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ -కల్వకుర్తి

పోలీస్ ఉద్యోగాల నియామకాలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం చలో కలెక్టరేట్ కార్యాలయానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులను కల్వకుర్తి పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు కోరారు. శాంతియుతంగా నిరసన తెలిపే అవకాశం ఇవ్వకుండా పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పోలీసులకు వారు తీవ్రంగా ఖండించారు.

ఊరుకొండ :చట్టాన్ని పక్కనపెట్టి పోలీసులు అధికార పార్టీకి మద్దతుగా పనిచేయడం.. అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడం చట్ట విరుద్ధమని.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠం విజయుడు అన్నారు. గురువారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశాలమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులను ఊర్కొండ పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠం విజయుడు, విలేజ్ అధ్యక్షుడు ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, బీసీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ శివ శంకర్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆది, నాగరాజ్ తదితరులు ఉన్నారు.



అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -గట్టు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలో హత్ సే హాత్ జోడు చేయి కలిపి అభియాన్ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ గట్టు మండల ముఖ్య నాయకులతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య గద్వాల్ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూరాహుల్ గాంధీ చేపట్టిన భావంతో యాత్ర ఈనెల 26 ముగుస్తుంది. భారత్ జూడో కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశాన్ని దేశమంతా ముందుకు తీసుకుపోవాలని ఈనెల 26 నుంచి చేతో చేయి కలిపి నడుస్తామని కార్యక్రమానికి గ్రామ గ్రామానికి ప్రతి ఇంటికి చేర్చాలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులకి చేతూ చేయి కలిపి కార్యక్రమానికి ఎలా ముందుకు తీసుకుపోవాలని చాలా వివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట శంకరన్న సీనియర్ నాయకులు బెల్గెర నారాయణ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు వెంకటస్వామి గౌడ్ , మాజీ సర్పంచ్ నరసింహులు తుమ్మలపల్లి రవికుమార్ నాయుడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మరియు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలెగ్జాండర్, మాభాష,విజయ్ కుమార్, గద్వాల వీరేష్,రవి,,రాము బంక ఎస్ రాజు శాఖ చెంద్రాయి ఉర్లకం దొడ్డి వీరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

నవతెలంగాణ -మరికల్

మండలంలో ఇథనైల్ వ్యతిరేక పోరాటకమిటీ పిలుపునకు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనైల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, మరికల్ బస్టాండ్ ఎదురుగా రైతుబజార్ ఆవరణ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో ఇథనైల్ కంపెనీ చుట్టూ ఉన్న గ్రామాలకు సంబంధించిన ప్రజలు, రైతులు, రైతు కూలీలు, రాజకీయ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారు. ఈ ధర్నాలో ఇథనైల్ కంపెనీని రద్దు చేయాలని ప్రజలు కదలాలని కమిటీ నాయకులు ప్రజలకు పిలుపు నిచ్చారు ఇథనైనల్ కంపెనీని ఇప్పటికైనా వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ధర్నాను జయప్రదం చేయాలని వ్యతిరేక పోరాట కమిటీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి, ఆల్ ఇండియా కన్వీనర్, బండారి లక్ష్మయ్య, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం వెంకట్‌రాములు, కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నాగరాజు, రామచంద్రయ్య, మురళి, ఆంజనేయులు, తిరుపతయ్య, సాయప్ప, మధు, మల్లేశు లింగమయ్య, తిమ్మప్ప, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ మండల కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- మక్తల్

పట్టణ కేంద్రంలోని నల్లజనమ్మ అమ్మవారి ఆలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశా లమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యం లో మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వర్కూర్ అంజయ్య, అసెంబ్లీ కార్యదర్శిగా అంజప్ప, అలాగే మండల అధ్యక్షుడిగా సునీల్‌యాదవ్, మండల ఉపా ధ్యక్షుడి గా కె. రమేష్, మండల కార్యదర్శిగా శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యా దవ్, బొంబాయివిజయ్, దండుఅశోక్, చంద్రశే ఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ- గట్టు

హైదరాబాదులోని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ చీఫ్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యూత్ తుమ్మలపల్లె రవి నాయుడు..రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పారు అనంతరం రేవంత్ రెడ్డి తో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరిస్థితులపై చర్చించారు